# Namaste Telangana

## గ్రూప్ 2 దరఖాస్తు గడువు

# 26 వరకు

- మూడురోజులు పొడిగించిన టీఎస్‌పీఎస్సీ
- ఇప్పటివరకు లక్షా 83వేల కొత్త దరఖాస్తులు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ:

గ్రూప్ 2 పోస్టులకు దరఖాస్తు చేసుకునే గడువును టీఎస్‌పీఎస్సీ ఈ నెల 26 వరకు పెంచింది. రాష్ట్రవ్యాప్తంగా భారీస్థాయిలో వర్షాలు పడుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంది. ఆసక్తిగల అభ్యర్థులు ఈ నెల 26 అర్ధరాత్రి వరకు దరఖాస్తు చేసుకోవచ్చునని కమిషన్ కార్యదర్శి పార్వతీ సుబ్రమణియన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనుబంధ గ్రూప్ 2 నోటిఫికేషన్‌కు ఇప్పటివరకు లక్షా 83వేల దరఖాస్తులు వచ్చాయి. గ్రూప్ 2 పోస్టులకు గతంలో (నోటిఫికేషన్ నంబర్ 20/2015) 5,64,431 మంది దరఖాస్తు చేసుకున్నారు. తాజాగా వచ్చినవాటితో కలిపి మొత్తం దరఖాస్తుల సంఖ్య 7,47,431 కి చేరుకున్నది. తుది గడువు వరకు మొత్తంగా ఎనిమిది లక్షలు కావొచ్చని అంచనా వేస్తున్నారు. గ్రూప్ 2 పరీక్షను నవంబర్ 11, 13 తేదీల్లో నిర్వహించనున్నట్లు కమిషన్ ఇదివరకే ప్రకటించింది.